

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు


ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కాళేశ్వరం కమిషన్ విచారణకు నేడు ఈటల రాజేందర్ హాజర్



: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

06-06-2025 శుక్రవారం


# నేడు యాదాద్రి జిల్లాలో రేవంత్ పర్యటన



నేడు యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన లో భాగంగా ఆలేరు

నియోజకవర్గాన్ని సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆయన తుర్కపల్లి మండలం తిర్మలాపురం గ్రామంకి చేరుకోనున్నారు. ఈ పర్యటనలో సీఎం పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నివాస గృహాలను పంపిణీ చేయనున్నారు. రూ.1500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు, ప్రజలకిచ్చే ప్రాధాన్యతను సీఎం ప్రజలకు వివరించనున్నారు. అలాగే, రూ.1500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి పనుల్లో రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు ఉంటాయని అధికార వర్గాలు తెలిపాయి. దీనివల్ల స్థానిక ప్రజలకు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని భావిస్తున్నారు. తిర్మలాపురం గ్రామంలో బహిరంగ సభ పర్యటన చివరగా సీఎం రేవంత్ రెడ్డి తిర్మలాపురం గ్రామంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సభలో ఆయన ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడే అవకాశం ఉంది. ప్రభుత్వం చేపడుతున్న పథకాల వివరాలు, అభివృద్ధిపై దృష్టి, భవిష్యత్ ప్రణాళికలపై ముఖ్యంగా ప్రసంగించనున్నారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు పెద్దఎత్తున సభకు హాజరవ్వనున్నారు.

## మహిళలు పొట్టి దుస్తుల పై బీజేపీ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



భాజపా సీనియర్ నేత కైలాష్ విజయ్‌వర్గీయ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. మధ్యప్రదేశ్ పట్టణాభి వృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ఆయన, ఇటీవల ఇండోర్‌లో జరిగిన ఓ సభలో చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారి తీశాయి. మహిళలు చిట్టిపొట్టి దుస్తులు ధరించడం నాకు ఇష్టం లేదు, అంటూ ఆయన స్పష్టం చేశారు. విజయ్ వర్గీయ మాట్లాడుతూ, పాశ్చాత్య దేశాల్లో తక్కువ దుస్తులు వేసుకున్న మహిళను అందంగా చూస్తారని, కానీ భారత దేశంలో సంప్రదాయ దుస్తుల్లో కనిపించే మహిళలే అందంగా కనిపిస్తారని అన్నారు. ఒక మహిళ చక్కగా చీర కట్టుకుని, హుందాగా కనిపిస్తే అందమే అని వ్యాఖ్యానించారు. తక్కువ దుస్తులు వేసుకోవడం అందం కాదు. అలాగే పొట్టిగా మాట్లాడే నాయకుడి గొప్పతనాన్ని కూడా నేను నమ్మను. మహిళ దేవత స్వరూపం. ఆమె ఆహార్యంలో మర్యాద ఉండాలి, అని అన్నారు. ఈ వ్యాఖ్యలు సభలో నవ్వులు పుట్టించాయి కానీ, బయట తీవ్ర విమర్శలు వచ్చాయి. సెల్ఫీ అడిగిన యువతులకు బట్టలపై చిట్కా ఇచ్చే మనిషిని కొన్నిసార్లు యువతులు సెల్ఫీ కోసం నన్ను కలుస్తారు. నేను వారిని చూసి చెబుతాను - బేటా, తర్వాత సారి మంచి బట్టలు వేసుకుని రా, అప్పుడే ఫోటో తీసుకుందాం అని చెప్పారు. ఇది ఆయన నైతిక సలహాగా చెప్పినప్పటికీ, పలువురు దీన్ని అభ్యంతరకరంగా చూశారు. ఇదే తొలిసారి కాదు - గతంలోనూ ఇలాగే షాకింగ్ వ్యాఖ్యలు 2022లో కూడా ఇలాంటి వ్యాఖ్యలతో వార్తల్లోకెక్కారు. హనుమాన్ జయంతి సభలో అసభ్య దుస్తులు వేసుకున్న మహిళలను రాక్షసి శూర్పణఖతో పోల్చారు. దేవుడు అందం ఇచ్చాడు, కనీసం మర్యాదైన బట్టలైనా వేసుకోండి అని అప్పట్లో వ్యాఖ్యానించారు. విజయ్‌వర్గీయ వ్యాఖ్యలు మహిళల అభివృద్ధికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. వారి వస్త్రధారణపై నిబంధనలు విధించడం, తిరోగమన దృక్పథాన్ని ప్రోత్సహించడం కాదా అని ప్రశ్నిస్తున్నారు.

## ఇక నుంచి నెలకు రెండు సార్లు కేబినెట్ సమావేశం: రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర రాజకీయ పాలనలో కొత్త శకం ఆరంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం శాసన, విధాన నిర్ణయాలలో వేగాన్ని, ప్రజా ప్రయోజనాలపై దృష్టిని పెంచే దిశగా ఓ కీలక అడుగు వేసింది. ఇకపై ప్రతి నెలలో రెండుసార్లు మొదటి శనివారితో పాటు మూడవ శని వారాన్ని కేబినెట్ సమావే శాలకు కేటాయించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రభుత్వ ఆదేశాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయం వెనుక ఉద్దేశం: గతంలో మంత్రివర్గ సమావేశాలు చాలా అరుదుగా జరుగుతుండటంతో అనేక కీలక నిర్ణయాలు ఆలస్యం కావడం జరుగుతుంది. కొత్త పాలనలో ఇది మారాలి అనే ఉద్దేశంతోనే ఈ వ్యవస్థను తీసుకొచ్చారు. సాధారణంగా కీలకమైన అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు కేబినెట్ సమావేశాలు జరుగు తుంటాయి. అయితే, ఈ సమావేశాలు >>2

## ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే చర్యలు - రాష్ట్ర పశుసంవర్ధక శాఖ




**బక్రీద్** పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఆవులు, దూడలు, ఒంటెలను వధించడంపై గట్టి నిషేధం అమలులో ఉందని శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు స్పష్టం చేశారు. జంతు సంరక్షణ చట్టాలు, గోవధ నిషేధ చట్టాల ప్రకారం ఈ జంతువుల వధ చట్టపరంగా నిషిద్ధమని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఈ నిబంధనలను కొంతమంది ఉల్లంఘించే ప్రమాదం ఉన్నందున ముందస్తు హెచ్చరికలు ఇచ్చారు. ఎక్కడైనా చట్ట ఉల్లంఘన జరిగితే చర్యలు పండుగ సందర్భంగా శాంతిభద్రతలు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అన్ని జిల్లా మరియు మండల స్థాయి పశుసంవర్ధక అధికారులు, పోలీస్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైనా చట్ట ఉల్లంఘన జరుగుతున్న సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలంతా చట్టాలను గౌరవించి సహకరించాలని, వివాదాలు లేకుండా పండుగ జరుపుకోవాలని సూచించారు. హింస నివారించి, సామాజిక సమరసతను కాపాడుకోవాల్సిన బాధ్యత ఇక ప్రజలు స్వచ్ఛందంగా చట్టాలను పాటించి, నిషేధిత జంతువుల వధకు పాల్పడకూడదని పశుసంవర్ధక శాఖ కోరుతోంది. పండుగ శుభసందర్భంలో హింస నివారించి, సామాజిక సమరసతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని దామోదర్ నాయుడు అన్నారు. జంతు హక్కులు, చట్ట నిబంధనలు పాటించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## బెంగళూరు ఘటనలో తమిళనాడు కరస్పాండెంట్ మృతి



**బెంగళూరులోని** ప్రసిద్ధ చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ వేడుక సందర్భంగా జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. క్రికెటర్లను దగ్గర నుంచి చూడాలన్న ఉత్సాహం అమాయక ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ దుర్ఘటనలో తమిళనాడు రాష్ట్రం తిరుప్పూర్ జిల్లా ఉడుమలై ప్రాంతానికి చెందిన యువతి కామాక్షిదేవి (28) ప్రాణాలు కోల్పోయారు. ఘటన వివరాలు: ఐపీఎల్ మ్యాచ్‌కు ముందు క్రికెటర్లను స్టేడియం బయట నుంచి చూడడానికి వచ్చిన వేలాది మంది అభిమానులు స్టేడియం వద్దకు చేరుకున్నారు. క్రికెటర్లను చూసేందుకు వెళ్లిన ఆమె, జనసందోహం లో చిక్కుకుని కిందపడ పోవడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. కామాక్షిదేవి వ్యక్తిగత జీవితం : కామాక్షిదేవి అవివాహిత అయిన ఆమె ఉడుమలైలోని వివేకానంద విద్యాలయ పాఠశాలకు కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. >>2

# కాళేశ్వరం కమిషన్ విచారణకు నేడు ఈటల రాజేందర్ హాజర్



కాళేశ్వరం కమిషన్ ఎదుట ఈటల రాజేందర్ వాంగ్మూలం : ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ రోజు మాజీ మంత్రి ఈటల రాజేందర్ కమిషన్ ఎదుట హాజరుకానుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. బూర్గుల రామకృష్ణారావు భవన్‌లోని జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఈటల హాజరవుతారు. ఆయన వాంగ్మూలం విచారణలో కీలకంగా మారనుందని విశ్లేషకుల అభిప్రాయం. గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా, అలాగే పలు కీలక కమిటీలలో సభ్యుడిగా ఉన్న ఈటల, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాల్లో భాగస్వామిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై విచారణకు ప్రాధాన్యత పెరిగింది. డిజైన్ లోపాలు, ఆర్థిక అవకతవకలపై దృష్టి కమిషన్ ప్రధానంగా ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలపై, నిర్మాణ నాణ్యతపై, ఆర్థిక నిర్వహణలో జరిగిన పొరపాట్లు, నియమాల ఉల్లంఘనలపై విచారణ జరుపనుంది. ఈ మేరకు కమిషన్ ఇప్పటికే వందల పేజీల ప్రశ్నావళిని సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రత్యేకంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ఈటలపై ప్రశ్నలు సంధించే అవకాశముంది. ఈ నివేదికలో చూపిన లోపాలు, హెచ్చరికలన్నింటిని ఈటల దృష్టికి తీసుకెళ్లి సమాధానాలు కోరనున్నారు. ఆర్థిక శాఖ అనుమతుల ప్రక్రియ, బడ్జెట్ కేటాయింపులు, అవుట్‌సోర్సింగ్ విధానాలు వంటి అంశాలు ఈ విచారణలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశముంది. కమిషన్ దర్యాప్తులో కీలక ఘట్టానికి చేరుకున్న పరిశీలన ఇప్పటికే కమిషన్ విచారణ తుది దశకు చేరుకున్నది. ఈటల రాజేందర్ విచారణ అనంతరం జూన్ 9న మాజీ మంత్రి హరీశ్ రావు, జూన్ 11న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌లను కమిషన్ ప్రశ్నించనుంది. ఈ ముగ్గురు నేతల వాంగ్మూలాలు ప్రాజెక్టుపై జరిగిన నిర్ణయాల అవగాహన, పారదర్శకత, బాధ్యతల అంశాల్లో స్పష్టతను తీసుకురావచ్చని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా అప్పటి మంత్రి మండలిలో నిర్ణయాలు ఎలా తీసుకున్నారో, నిబంధనల ప్రకారం జరిగాయా లేదా అనే అంశాలపై దృష్టి కేంద్రీకరించనుంది. ఈ నేపథ్యంలో ఈటల సమాధానాలు ఇతర విచారణలకు దిశానిర్దేశకంగా మారే అవకాశముంది. ప్రజా ధనం వినియోగంపై సమగ్ర విచారణే లక్ష్యం : ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సమగ్రంగా అధ్యయనం చేయడం ద్వారా ప్రజా ధనం ఎలా వినియోగించబడిందో స్పష్టత తీసుకురావడమే కమిషన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం అముఖ్య నేతలను అడిగి వివరణలు తీసుకుంటోంది. ఈటల రాజేందర్ వాంగ్మూలం ఈ నేపథ్యంలో ఈటల సమాధానాలు ఇతం ఈ క్రమంలో కీలక మలుపుగా నిలవనుంది. ఇక నేడు కమిషన్ ముందు ఈటల ఏం వెల్లడిస్తారోనన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లోనూ నెలకొంది. ఆయన సమాధానాలపై ఆధారపడి తదుపరి విచారణల దిశ నిర్ధారించబడే అవకాశం ఉంది.

## ఒకే తేదీల్లో ఏపీ డీఎస్సీ, తెలంగాణ టెట్ అయోమయంలో అభ్యర్థులు



తెలంగాణ నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ప్రస్తుతం పెను సమస్య ఎదురవుతోంది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షలు జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా దీటిది పరీక్షలను జూన్ 6 నుంచి 30 మధ్యలో నిర్వహిస్తోంది. ఈ రెండు కీలక పరీక్షల షెడ్యూల్ ఒకదానికొకటి సంబంధం లేకుండా నిర్ణయించడంతో, అభ్యర్థులు పెద్ద చిక్కుల్లో పడ్డారు. తెలంగాణలో టెట్ రాయాల్సిన అభ్యర్థులు అధిక సంఖ్యలో ఉన్నారు. మరోవైపు, నాన్‌లోకల్ కేటగిరీ కింద ఆంధ్రప్రదేశ్ లో కూడా పోటీలో నిలవాలనుకునే అభ్యర్థులు సుమారు 7,000 మంది తెలంగాణకు చెందినవారే. వీరికి హైదరాబాద్ నగరంలోనే పరీక్ష కేంద్రాలు కేటాయించబడ్డాయి. కానీ రెండు పరీక్షలు ఒకేసారి నిర్వహించడంతో, ఏదో ఒకదాన్ని వదులుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. అయోమయంలో ఉన్నారు ఎనిమిది రోజుల పాటు 2 రాష్ట్రాల పరీక్షలు ఉండగా, ఈ నెల 20వ తేదీన, టెట్ పేపర్-1 పరీక్ష కూడా ఉంది, అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఎస్‌జీటీ పోస్టులకి పరీక్ష ఉంది. ఈ రెండింటినీ రాయాలంటే ఒక అభ్యర్థి ఒకేసారి రెండు చోట్ల ఉండలేడు. అందువల్ల ఎంతో మంది ఏ పరీక్షకు ప్రాధాన్యత ఇవ్వాలో తెలియక అయోమయంలో ఉన్నారు. అభ్యర్థులలో కొందరు టెట్ ప్రతి సంవత్సరం జరుగుతుంది, కానీ డీఎస్సీ చాలా అరుదుగా వస్తుంది" అని ఆలోచించి టెట్ వదులుకోవాలని >>2


## తిరుమల నకిలీ నెయ్యి నిజమే..సీబీఐ



నకిలీ నెయ్యి సరఫరా-సీబీఐ శాంద్ర ఆరోపణలు, బెయిల్‌పై హైకోర్టులో తీవ్ర వాదనలు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం తయారీకి సరఫరా చేసిన నెయ్యి అసలుది కాదని, అది పామాయిల్, రసాయనాలతో తయారు చేసిన

నకిలీ నెయ్యి అని సీబీఐ హై కోర్టుకు తెలిపింది. ఈ వ్యవ హారంలో ప్రధాన సూత్రధారి భోలే బాబా డెయిరీ అని, బ్లాక్ లిస్టులో ఉన్నందున ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలను ముందు పెట్టి ఈ దందా నడి పించిందని సీబీఐ తరఫు న్యాయవాది పీఎస్‌పీ సురేష్ కుమార్ గురు వారం వాదనలు విని పించారు. ఈ కేసుకు సంబంధించి నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. నెయ్యి తయారీలో అసలు వ్యవస్థే లేదు-రైతులే సాక్ష్యం వైసీపీ ప్రభుత్వ హయాంలో సరఫరా చేసిన నెయ్యిపై సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరిపిందని సీబీఐ న్యాయవాది >>2

## విజయవాడ బైక్ లో పట్టుబడ్డ డ్రగ్స్



విజయవాడలోని రామవరప్పాడు రింగ్ రోడ్ సమీపంలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టు బడ్డాయి. 33 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ కాగా, వారి నుండి సెల్ ఫోన్లు, వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు >>2

## తగ్గనున్న గృహ,ఇతర రుణాల ఈఎంఐలు




భారతీయ రిజర్వు బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్సాహపరిచేలా కీలక నిర్ణయం తీసుకుంది. ద్రవ్య విధాన సమీక్షలో భాగంగా రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50) తగ్గించి 5.5 శాతంగా ప్రకటించింది. ఈ నిర్ణయం దేశంలోని కోటి మంది రుణ గ్రహీతలకు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్నవారికి పెద్ద ఊరటగా మారనుంది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది. రుణ భారాన్ని తగ్గించే మార్గం రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేటు ప్రాథమికంగా ఆర్బీఐ నిర్ణయించే రెపో రేటుపై ఆధారపడుతుంది. ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు(ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు. వృద్ధి ప్రోత్సాహానికి దోహదం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్న ప్పటికీ, భారత్ లోని అంతర్గత వాణిజ్యం, ఉపభోగ సామర్థ్యం స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ >>2

# బెంగళూరు ఘటనలో తమిళనాడు కరస్పాండెంట్ మృతి

>> దీంతో పాటు బెంగళూరులోని రామమూర్తినగర్‌లో నివసిస్తూ అమెజాన్ ఇండియా కంపెనీలో కూడా ఉద్యోగం చేస్తున్నట్టు తెలిసింది. క్రికెటర్లను దగ్గర నుంచి చూడాలన్న ఆసక్తితో స్టేడియం వద్దకు వెళ్లిన ఆమె, ఊహించని విధంగా జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. కామాక్షిదేవి మృతదేహాన్ని గురువారం మధ్యాహ్నం ఉడుమలైలోని ఆమె స్వగ్రామానికి తరలించారు. ప్రముఖుల స్పందన: ఈ ఘటనపై ప్రముఖులు, రాజకీయ నేతలు, సినీ పరిశ్రమ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసన్ తన ఎక్స్ ఖాతాలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "బెంగళూరులో జరిగిన ఈ విషాద ఘటన అత్యంత బాధాకరం. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ కూడా ఈ ఘటనపై స్పందించారు. 18 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ జట్టుకు దక్కిన విజయోత్సాహం కొనసాగకుండా ఇలాంటి దుర్ఘటన జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది" అని ఆమె ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై విమర్శలు: ఈ ఘటనపై సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున అభిమానులు స్టేడియానికి చేరుకుంటారని ముందుగానే అంచనా వేయకపోవడం, తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని వారు అంటున్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ప్రేమలత తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆమె స్వగ్రామం ఉడుమలైకి తరలించి, అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి మధ్య ఆమెకు అంతిమ వీడ్కోలు పలికారు.

## ఒకే తేదీల్లో ఏపీ డీఎస్సీ, తెలంగాణ టెట్ అయోమయంలో అభ్యర్థులు

>> యోచిస్తున్నారు. మరికొందరు టెట్ అవసరమే అని భావించి దీనిది వైపు దృష్టి మళ్లిస్తున్నారు. కానీ దీనివల్ల ఎలాగైనా ఉద్యోగ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.సమస్యలు తగ్గుతాయని ఈ విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరంగా చర్చించి పరీక్ష తేదీలను సమన్వయం చేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. పరీక్ష తేదీలు ఒకదానికొకటి అంతరాయంగా ఉండకూడదని, ప్రత్యేకించి ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకోవద్దని అభ్యర్థులు విన్నవిస్తున్నారు. పరీక్షలు ఆన్‌లైన్ మోడ్‌లో ఉన్నప్పుడు సాంకేతికంగా రోజులు మార్చడం పెద్ద సమస్యకాదు. కనీసం కొంతమంది అభ్యర్థులకు ప్రత్యామ్నాయ తేదీ కల్పించడం వల్ల సమస్యలు తగ్గుతాయని విద్యా వేత్తలు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం వలన నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు దెబ్బతింటున్న ఈ పరిస్థితిని ప్రభుత్వం గమనించి వెంటనే పరిష్కారం తీసుకురావాలని అభ్యర్థులు కోరుతున్నారు. లేకపోతె, వారి శ్రమ, కృషి వృథా అవుతుంది.

## తిరుమల నకిలీ నెయ్యి నిజమే..సీబీఐ

>> కోర్టుకు తెలిపారు. భోలేబాబా డెయిరీకి పాలు సేకరించి నెయ్యి ఉత్పత్తి చేసే వ్యవస్థే లేదని, ఈ విషయాన్ని రైతులే స్వయంగా చెప్పారని ఆయన పేర్కొన్నారు. కేవలం పామాయిల్, రసాయనాలు, ఇతర ముడిపదార్థాలతో నకిలీ నెయ్యి తయారు చేసి, ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు సిట్ దర్యాప్తులో తేలిందని వివరించారు. భోలేబాబా డెయిరీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతో, ఈ రెండు డెయిరీలతో ఒప్పందం కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ మోసానికి పాల్పడినట్లు ఆధారాలున్నాయని తెలిపారు. వాట్సప్ గ్రూప్ చాటింగ్ వివరాలను కూడా సేకరించినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాక్షులపై బెదిరింపులు – బెయిల్‌కు నిరాకరణ కోరిన సీబీఐ ఈ కేసులో నిందితులు ఆర్థికంగా, రాజకీయంగా ప్రభావం చూపగలవారని సీబీఐ కోర్టులో స్పష్టంగా తెలియజేసింది. సాక్షులపై బెదిరింపులకు దిగుతున్నట్లు వాదిస్తూ, సంజీవ్ జైన్ అనే సాక్షి 2025 ఏప్రిల్ 7న తిరుపతికి వచ్చిన సమయంలో నిందితులు దాడి చేసి, చెన్నై మీదుగా బలవంతంగా ఢిల్లీకి పంపారని వెల్లడించారు. ఇదే సమయంలో మరో నిందితుడు అశిష్ రోహిల్లా నేరాంగీకార వాంగ్మూలం ఇవ్వబోతుండగా, అతని పేరు మీద పిటిషన్ వేసిన ఘటనను కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రోహిల్లా స్వయంగా హైకోర్టు రిజిస్ట్రార్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారని వివరించారు. ఈ పరిస్థితుల్లో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తు ఆపసోపాలు ఎదుర్కొంటుందని, సాక్షులకు ప్రమాదం తప్పదని తెలిపారు. నిందితుల వాదనలు–ఆరోగ్యం, సాక్ష్యాలేమీ మాయం చేయలేం అంతకుముందు, నిందితుల తరఫున సీనియర్ న్యాయవాదులు సీవీ మోహన్‌రెడ్డి, ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. తమ క్లయింట్లు గత నాలుగు నెలలుగా జైల్లో ఉన్నారని, దర్యాప్తు ఇప్పటికే పూర్తయిందని, సిట్ చార్జిషీట్ కూడా దాఖలు చేసిందని తెలిపారు. కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయని, నిందితులు అనారోగ్యంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఏఆర్ డెయిరీ మాత్రమే ఒప్పందం చేసుకుందని, భోలేబాబా, వైష్ణవి డెయిరీల డైరెక్టర్లకు ఈ వ్యవహారంతో సంబంధం లేదని వాదించారు. కోర్టు విధించే ఎలాంటి షరతులకైనా కట్టుబడి ఉంటామని, బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన వారిలో ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్ (నిందితుడు2), భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్ (నిందితుడు3), విపిన్ జైన్ (నిందితుడు4), వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావడా (నిందితుడు5) ఉన్నారు. తదుపరి విచారణ జూన్ 17కు వాయిదా ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీసీడీ శేఖర్ తదుపరి విచారణను 2025 జూన్ 17వ తేదీకి వాయిదా వేశారు. నిందితుల తరఫు న్యాయవాదుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## విజయవాడ బైక్ లో పట్టుబడ్డ డ్రగ్స్

>> పూర్తి వివరాలు రామవరప్పాడు ఫ్లై ఓవర్ వైపు నుండి విజయవాడ వైపు అనుమానాస్పదంగా వెళుతున్న రెండు వాహనాలను తనిఖీ చేశారు. ఓ ఇనుప పెట్టెలో వైట్ కలర్ క్రిస్టల్ డ్రగ్స్ ప్యాకెట్లు రెండు, పర్పుల్ కలర్ క్రిస్టల్ ఎండీఎంఏ డ్రగ్స్ ప్యాకెట్ ఒకటి, రెడ్ కలర్ క్రిస్టల్ ఎండీఎంఏ అడ్రస్ ప్యాకెట్ ఒకటి మొత్తం సుమారు 33 గ్రాముల డ్రగ్స్ లభించాయి. రెండు బైకులతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు 7 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నూజివీడుకు చెందిన మనో హర్ ద్వారా ఢిల్లీకి చెందిన రింకు నుండి ట్రాక్ ఆన్, కొరియర్ల ద్వారా దిగుమతి చేసుకున్నట్లు విచారణలో తెలిసింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిలో సనత్ నగర్ కు చెందిన తిరుమల శెట్టి జీవన్ కుమార్, టీచర్స్ కాలనీకి చెందినబొంతు నితీశ్‌కుమార్, యనమలకుదురుకు చెందిన తరుణ్ ప్రసాద్‌లు ఉన్నారు. ప్రయత్నిస్తున్నారు వీరు గతంలో కూడా చిన్నపాటి మత్తు పదార్థాల కేసుల్లో చిక్కుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈసారి వీరు పెద్ద మొత్తంలో ను తెచ్చి విద్యార్థులకు, యువతకు అమ్మాలనే ఆలోచనతో విజయవాడకు వచ్చారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుల సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, ఇంకా ఎవరెవరితో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నాయో గుట్టు రట్టు చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలోని రింకు అనే డ్రగ్ డీలర్‌ను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

## తగ్గనున్న గృహ,ఇతర రుణాల ఈఎంఐలు

>> ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఆర్బీఐ గవర్నర్ విశ్లేషణ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. ఽఅయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన వ్యక్తం చేశారు.

## ఇక నుంచి నెలకు రెండు సార్లు కేబినెట్ సమావేశం: రేవంత్ రెడ్డి



>> తెలంగాణ రాష్ట్ర రాజకీయ పాలనలో కొత్త శకం ఆరంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం శాసన, విధాన నిర్ణయాలలో వేగాన్ని, ప్రజా ప్రయోజనాలపై దృష్టిని పెంచే దిశగా ఓ కీలక అడుగు వేసింది. ఇకపై ప్రతి నెలలో రెండుసార్లు మొదటి శనివారితో పాటు మూడవ శనివారాన్ని కేబినెట్ సమావేశాలకు కేటాయించనున్నట్లు ముఖ్య మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రభుత్వ ఆదేశాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయం వెనుక ఉద్దేశం: గతంలో మంత్రివర్గ సమావేశాలు చాలా అరుదుగా జరుగుతుండటంతో అనేక కీలక నిర్ణయాలు ఆలస్యం కావడం జరుగుతుంది. కొత్త పాలనలో ఇది మారాలి అనే ఉద్దేశంతోనే ఈ వ్యవస్థను తీసుకొచ్చారు. సాధారణంగా కీలకమైన అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు కేబినెట్ సమావేశాలు జరుగుతుంటాయి. అయితే, ఈ సమావేశాలు మరింత తరచుగా జరగడం వల్ల ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై త్వరితగతిన చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనవసర జాప్యాన్ని నివారించి, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. రాజకీయ విశ్లేషణ: ముఖ్యంగా ఎన్నికల హామీల అమలుపై పర్యవేక్షణ, శాఖల పనితీరు సమీక్ష, నూతన కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలు రెగ్యులర్‌గా మంత్రివర్గ స్థాయిలో చర్చకు వస్తే, పాలన లోపాలు త్వరగా గుర్తించడానికి, సవరించడానికి అవకాశాలు మెరుగవుతాయి. మరింత తరచుగా జరగడం వల్ల ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై త్వరితగతిన చర్చించి, నిర్ణయాలు తీసుకు నేందుకు అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనవసర జాప్యాన్ని నివారించి, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. రాజకీయ విశ్లేషణ: ముఖ్యంగా ఎన్నికల హామీల అమలుపై పర్యవేక్షణ, శాఖల పనితీరు సమీక్ష, నూతన కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. రూపకల్పన వంటి అంశాలు రెగ్యులర్‌గా మంత్రివర్గ స్థాయిలో చర్చకు వస్తే,పాలన లోపాలు త్వరగా గుర్తించడానికి, సవరించడానికి అవకాశాలు మెరుగవుతాయి.

### విశాఖను పలకరించనున్న హో హో బస్సులు



విశాఖపట్నం పర్యాటక రంగానికి మరొక కొత్త రూపాన్ని అందించేందుకు హోహో డబుల్ డెక్కర్ బస్సులు సిద్ధమవుతున్నాయి. ప్రకృతి అందాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే విశాఖలో మరింత ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధంగా ఉన్నాయి. త్వరలోనే ఈ బస్సులు రోడ్లపై పరుగులు తీయనున్నాయి. విదేశాల్లో ప్రాచుర్యం పొందిన ఈ బస్సులు ఇప్పుడు వైజాగ్ బీచ్ రోడ్ లో సేవలు అందించనున్నాయి.సుందరమైన సాగర తీరం ఆహ్లాదకరమైన వాతావరణం ఎత్తయిన పచ్చటి కొండలు మనసు దోచుకునే పర్యాటక ప్రాంతాలు విశాఖ సొంతం. ప్రకృతి రమణీయతకు పెట్టింది.

## ఏపీ మద్యం కేసు వాయిదా




మద్యం కుంభకోణం కేసులో కీలక మలుపు: విచారణ మరోసారి వాయిదా ఆంధ్రప్రదేశ్‌ను గజగజలాడిస్తున్న కేసులో తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వారం జరగాల్సిన కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. నిందితులు తమకు బెయిల్ ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరగగా, ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రముఖుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ప్రతి విచారణ తేదీ కీలకంగా మారుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు అవినీతి నిరోధక శాఖ వంటి కేంద్ర సంస్థలు ఇప్పటికే తమ దర్యాప్తును మరింత ముమ్మరం చేసిన నేపథ్యంలో, ఈ వాయిదా మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. కోర్టు తీర్పులు ఆలస్యమవుతున్నా, దర్యాప్తు సంస్థలు మాత్రం బలమైన ఆధారాలను సేకరించడంలో వేగంగా ముందుకెళ్తున్నాయి. ఈ కేసులో రోజు రోజుకీ వెలుగులోకి వస్తున్న వివిధ వివరాలు, రాజకీయ సంబంధాలు, ఆర్థిక లావా దేవీలు ఇవన్నీ రాష్ట్ర ప్రజలను గంభీరంగా ఆలోచింపజేస్తున్నాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, అధికారం వాడుకుని సంపదను దోచుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరోపణల దెబ్బకు రాజకీయ కీలకుల ఛాయ ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిలో రాజ్ కసిరెడ్డి తో పాటు, మాజీ సీఎం పజాధనాన్ని దుర్వినియోగం చేసి, అధికారం వాడుకుని సంపదను దోచుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాజీ కార్యదర్శి కె. ధనుంజయ రెడ్డి మరియు పారిశ్రామికవేత్త పి. కృష్ణ మోహన్ రెడ్డి ఉన్నారు.

# డస్సాల్ట్ ఏవియేషన్‌తో తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందం



తెలంగాణ రాష్ట్రం మరోసారి అభివృద్ధి పథంలో ఓ గొప్ప విజయాన్ని నమోదు చేసుకుంది.నిన్న హ్యుందయ్, ఇవాళ రఫెల్‌తో తెలంగాణకు పెట్టుబడుల వరద కొనసాగుతోంది. రాఫెల్ తయారీదారు డస్సాల్ట్ ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో రాఫెల్ కీలకమైన నిర్మాణ విభాగాలు తయారు చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్పందం ప్రకారం ప్రపంచ మార్కెట్‌ల కోసం రాఫెల్ ఫైటర్ జెట్‌ల ఫ్యూజ్‌లేజ్‌ను ఇకపై హైదరాబాద్‌లో ఉత్పత్తి చేయనున్నారు. పూర్తి ఫ్యూజ్‌లేజ్ రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్‌లను ఫ్రాన్స్ వెలుపల ఉత్పత్తి చేయడం ఇదే మొదటిసారి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో రాఫెల్ కీలకమైన నిర్మాణ విభాగాల తయారీ కోసం ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.ఇవి రాఫెల్ యుద్ధ మిమానాలలో కీలక భాగాలు. మొదటి ఫ్యూజ్‌లేజ్ 2028 ఆర్థిక సంవత్సరంలో అసెంబుల్ పూర్తి చేసుకుని బయటకు వస్తాయని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్‌లు తయారవుతాయని అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో,దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ కార్ల మెగా టెస్ట్ సెంటర్‌ను తెలంగాణలో స్థాపించనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు ఈవీ సహా అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం ఉంటుంది. జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో 675 ఎకరాల్లో సుమారు 8వేల 528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. జహీరాబాద్ నిమ్జ్‌లో ఆర్ అండ్ డీ సెంటర్‌ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ తొలుత భావించినా తాజాగా టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయించింది. యువతకు ఉద్యోగావకాశాలు దీంతో దాదాపు 4వేల 200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. హ్యుందయ్ కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రానికి రానున్నారని, పెట్టుబడులపై ఒప్పందం చేసుకుంటారని తెలుస్తోంది.తెలంగాణ రైజింగ్ పేరుతో సీఎం రేవంత్ దావోస్ పర్యటనలు, దక్షిణ కొరియా యాత్రల ఫలితమే ఈ పెట్టుబడులని అంటోంది ప్రభుత్వం.సియోల్‌లో హ్యుందయ్ సీఈఓతో చర్చించడంతోనే 8వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని చెబుతుంది.

## చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ





ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనగా చీనాబ్ బ్రిడ్జ్‌కి గుర్తింపు లభించింది. ఇది సముద్ర మట్టానికి 359 మీటర్ల ఎత్తులో నిర్మించబడింది ఇది ఐఫిల్ టవర్ కన్నా సుమారు 35 మీటర్ల ఎత్తు. ఈ వంతెన 1315 మీటర్ల పొడవుతో ఉంది మరియు ఇది 266 కిలోమీటర్ల వేగాన్ని తట్టుకోగలదు. ఇంతటి ఎత్తు, సాంకేతికతతో కూడిన నిర్మాణం భారతదేశ ఇంజినీరింగ్ సత్తా, సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపింది. దీనిలో స్టీల్ మరియు సిమెంట్ కాంక్రీటు ఎక్కువగా వాడారు. ఇది కేవలం ఒక రవాణా వంతెన మాత్రమే కాక, దేశ సంయుక్తతను ప్రతిబింబించే చిహ్నంగా నిలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ ఉదయం ఉధంపూర్‌లోని వైమానిక దళ కేంద్రానికి చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి చీనాబ్ వంతెన నిర్మించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఏప్రిల్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సరిహద్దు దాటి చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" తర్వాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చీనాబ్ నదిపై నిర్మించిన ఈ వంతెన ఇంజనీరింగ్ అద్భుతంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ వంతెన ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ ఆధారిత రైల్వే వంతెన అయిన అంజి వంతెనను కూడా ప్రారంభించనున్నారు. ఇది కూడా ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ – వేగవంతమైన సంయోగానికి అంకురార్పణ అలాగే శ్రీ మాతా వైష్ణో దేవి కాట్రా, శ్రీనగర్ మధ్య రెండు కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైళ్ల రాకతో, మొత్తం 272 కిలోమీటర్ల పొడవైన ఉధంపూర్‌శ్రీనగర్ బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్ట్ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తుంది. ఈ పరిణామాలు జమ్మూకశ్మీర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయని, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని భావిస్తున్నారు. కాశ్మీర్ లోయకు అన్ని కాలాల్లోనూ నిరంతర రవాణా సౌకర్యం కల్పించాలనే దశాబ్దాల కల ఈ ప్రాజెక్టులతో సాకారమవుతోంది. ఈ రైల్ మార్గం ప్రారంభం ద్వారా కశ్మీర్ లోయలో సమర్థవంతమైన రవాణా, ఉద్యోగావకాశాలు, పర్యాటక అభివృద్ధి, స్థానిక వ్యవసాయం, వ్యాపార అభివృద్ధికి ప్రోత్సాహం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి.

# నాలుగు రోజులు ఇదే వాతావరణం..

తెలంగాణలో ఈశాన్య రాష్ట్రాల వైపు తేమ వెళ్లిపోవడం వల్ల తెలంగాణలో వర్షాలు తగ్గముఖం పట్టాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం రాష్ట్రంలో మరో నాలుగు నుండి ఐదు రోజుల పాటు తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం, కొంత ఉక్కపోతతో కూడిన వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయి. అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఉపరితల చక్రవాత ఆవర్తనం ఒకటి ఏర్పడింది. దాని ప్రభావంతో రేపటి నుంచే రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలు ప్రధానంగా మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొన్ని చోట్ల ఈదురుగాలులతో కూడిన వానలు కూడా నమోదు కావచ్చని చెప్పారు. ఈ వర్షాల ప్రభావం ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, సూర్యాపేట, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల్ వంటి జిల్లాల్లో కనిపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాగా, హైదరాబాద్ నగరంలో మాత్రం వర్షాలు విస్తృతంగా కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. సర్దుబాటు వేస్తోంది. ఈ సమయంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ధర్మరాజు తెలిపారు. రైతులు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని సాగు పనులు సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. అంతేకాక, వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొత్తానికి తాత్కాలికంగా వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కొన్ని రోజుల తర్వాత వర్షాలు తిరిగి పుంజుకునే అవకాశాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. ఈ వాతావరణ మార్పులతో రైతులు,ప్రజలు ప్రభావితమవుతున్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



## చల్లటి వాతావరణం తట్టుకునే రీతిలో కాశ్మీర్ వందేభారత్ ట్రైన్



భారతదేశ రైల్వే వ్యవస్థలో మరో నిర్ణయం కాశ్మీర్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్. హిమాలయ పర్వత శ్రేణుల్లోని తీవ్రమైన మంచు వాతావరణాన్ని తట్టుకునేలా అధునాతన సాంకేతికతతో ఈ రైలును రూపొందించారు. ఇది కేవలం హైస్పీడ్ ట్రైన్ మాత్రమే కాదు – ఇది భారతీయ ఇంజినీరింగ్ నైపుణ్యానికి, భవిష్యత్తు దృష్టికి ప్రతీకగా నిలిచే చారిత్రాత్మక ప్రాజెక్ట్.చలికి చెక్ పెట్టే డిజైన్ శ్రీనగర్ నుంచి కాట్రాకు ఇవాళ వందేభారత్ రైలును స్టార్ట్ చేశారు. అయితే హిమాలయ పర్వత శ్రేణుల్లో ఉండే వాతావరణాన్ని తట్టుకునే రీతిలో ఆ రైలు బోగీలను తయారు చేశారు. వాటర్ ట్యాంకులు, బయోటాయిలెట్ల కింద సిలికాన్ హీటింగ్ ప్యాడ్లను అమర్చారు. దీని వల్ల ఫ్రీజింగ్‌ను అడ్డుకోవచ్చు.

# ఎలాన్ మస్క్ ప్రభుత్వ కాంట్రాక్టులు, సబ్సిడీలు రద్దు చేస్తానన్న ట్రంప్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య మాటల తూటాలు పేలిపోతున్నాయి. ప్రభుత్వ సబ్సిడీలు, కాంట్రాక్టుల అంశంపై ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మస్క్ కంపెనీలకు ఇచ్చే సబ్సిడీలను రద్దు చేస్తే బడ్జెట్‌లో బిలియన్ల డాలర్లు ఆదా చేయవచ్చు, అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆయన స్వయంగా ట్రూత్ సోషల్ లో పోస్ట్ చేశారు. టెస్లా అధినేతపై ట్రంప్ విమర్శలు అక్కడితో ఆగలేదు. ఇంత సులువైన నిర్ణయం బైడెన్ ఎందుకు తీసుకోలేకపోయాడు? అంటూ ప్రశ్నించారు. దీనికి నేపథ్యం–మస్క్ గతంలో ట్రంప్ ఎన్నికల ప్రచారానికి 250 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చినట్లు చెప్పడం. ఈ వ్యాఖ్యలపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. పిచ్చివాడిలా ప్రవర్తించాడు" అని మస్క్‌పై ఘాటు వ్యాఖ్య ఎలాన్ మస్క్ సహనం కోల్పోయాడు. అతనితో ఉన్న సంబంధాన్ని నేను ముగించాను. నేను ఎలక్ట్రిక్ వాహనాల మాండేట్‌ను రద్దు చేస్తున్నానని ముందే చెప్పాను. అందుకే అతను అసహనంతో మాట్లాడుతున్నాడు అని ట్రంప్ ఆరోపించారు. అయితే ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఎలాంటి ఆదేశం ఇవ్వలేదన్నది మరో అంశం. బిల్ చూసిన వారే లేరు" – మస్క్ ఆవేదనట్రంవ వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్"పై మస్క్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ బిల్లు నన్ను టార్గెట్ చేస్తోంది. నన్ను ఏనాడూ ఆ బిల్లు చూడనివ్వలేదు. రాత్రికి రాత్రే ఆమోదించారు. కాంగ్రెస్‌లో కూడా దాన్ని చదవలేదు అని మస్క్ ట్వీట్ చేశారు. ఒకప్పుడు ట్రంప్ సన్నిహితుడిగా ఉన్న మస్క్, ఇప్పుడు విమర్శకుడిగా మారారు. గతంలో వైట్‌హౌస్‌లోని లింకన్ బెడ్‌రూమ్‌లో బస చేసి, ట్రంప్‌కు సలహాలు ఇచ్చిన మస్క్ – తాజాగా ఆ బంధాన్ని ముగించారు. ఓవల్ ఆఫీస్‌లో వీడ్కోలు పలికిన ఘటన, వీరి సంబంధాల్లో మార్పుకు సంకేతంగా మారింది.



## ఆ ఫైల్స్‌లో ట్రంప్ పేరు కూడా ఉంది.ఎలాన్ మస్క్ ఆరోపణలు

బాలల లైంగిక వేధింపుల కేసులో జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. సంపన్నులకు యువతులను, బాలికలను అక్రమంగా రవాణా చేసేవాడని ఎప్స్టీన్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీనితో అతని సన్నిహితులు, క్లయింట్లకు సంబంధించిన డేటాను ఎప్స్టీన్ ఫైల్స్ ఖి అంటున్నారు. ఈ ఫైల్స్ లో ట్రంప్ పేరు కూడా ఉందని తాజాగా ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. నా మద్దతు లేకుంటే ట్రంప్ ఓడిపోయేవారు: మస్క్‌మస్క్, డొనాల్డ్ ట్రంప్ ల మధ్య వైరం మరింత పెరుగుతోంది. తన మద్దతు లేకుంటే 2024 అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్ పార్టీ నేతలు ఓటమి పాలయ్యేవారని ఎలాన్ మస్క్ అన్నారు. నేను లేకుంటే డొనాల్డ్‌ట్రంప్ ఓడిపోయేవారు. ప్రతినిధుల సభలో డెమొక్రాట్లు ఆధిక్యం సాధించేవారు. సెనెట్‌లో రిపబ్లికన్లు 5149 మంది మాత్రమే ఉండేవారు అని మస్క్ పేర్కొన్నారు. ఇరువురి మధ్య విభేదాలుఇంతకు ముందు ట్రంప్, మస్ పలు వ్యాఖ్యానాలు చేశారు. రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును ఎలాన్‌మస్క్ వ్యతిరేకించడంతో తాను అసంతృప్తికి గురయ్యానని, శ్వేతసౌధంలో తన స్నేహితుడు లేకపోవడం విచారకరమని ట్రంప్ అన్నారు. అంతేకాదు, తాను అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించడానికి మస్క్ అవసరం లేదని స్పష్టంచేశారు. మస్క్ లేకున్నా పెన్సిల్వేనియాలో తాను గెలిచేవాడినని తెలిపారు. అక్కడితో ఆగకుండా, ఎలాన్‌మస్క్‌వ్యాపారాలకుఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులు, రాయితీలకు కోత వేస్తానని ట్రంప్ హెచ్చరించారు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శమన్న శుభ్‌మన్ గిల్

టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గిల్ మాట్లాడుతూ, రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీంతో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.



గిల్ మాట్లాడుతూ, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు. కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా. ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు. ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం. అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# ఇంగ్లాండ్‌భారత్ టెస్ట్ సిరీస్‌కు కొత్త పేరు ఖరారు



భారతఇంగ్లాండ్ క్రికెట్ పోరాటం ఇకపై మరో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ రెండు దేశాల మధ్య జరిగే ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్‌ను ఇకపై అండర్సన్‌టెండూల్కర్ ట్రోఫీగా పిలవనున్నారు. ఈ నిర్ణయం బీసీసీఐ మరియు ఇంగ్లాండ్ వేల్స్‌క్రికెట్‌బోర్డు సంయుక్తంగా ప్రకటించాయి. ఇంగ్లాండ్ పేస్ దిగ్గజం జేమ్స్ అండర్సన్, భారత బ్యాటింగ్ లెజెండ్ సచిన్ టెండూల్కర్‌ల కృషిని గుర్తిస్తూ ఈ ట్రోఫీకి కొత్త పేరును పెట్టారు. క్రికెట్ చరిత్రలో వీరి పాత్ర అసాధారణం. ఒకరు అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్‌గా, మరొకరు అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచారు. పటౌడీ, డీ మెల్లో ట్రోఫీలకు ముగింపుఇప్పటి వరకు ఇంగ్లాండ్‌లో పటౌడీ ట్రోఫీ, భారత్‌లో డీ మెల్లో ట్రోఫీ కోసం పోటీపడిన జట్లు, ఇకపై వేదికపై ఆధారపడి కాకుండా ఒకే పేరుతో తలపడతాయి. ఇది బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తరహాలోనే ఒక సంస్కరణ. సచిన్ 200 టెస్టుల్లో 15,921 పరుగులు చేశారు. అండర్సన్ 704 టెస్ట్ వికెట్లు సాధించి ప్రపంచ రికార్డు సృష్టించారు. టెస్టుల్లో సచిన్‌ను తొమ్మిదిసార్లు ఔట్ చేసిన ఏకైక బౌలర్ అండర్సన్ కావడం విశేషం. వీరి మధ్య మైదానంలో జరిగిన పోటీ అభిమానుల గుండెల్లో నిలిచిపోయింది. గత సిరీస్‌ల ఫలితాలు మరియు తాజా ఆశలుఇటీవలి సిరీస్‌లు ఇంగ్లాండ్ ఆధిక్యంలోనే ముగిశాయి. 2021 22లో 22తో డ్రా కాగా, 2018 సిరీస్‌ను ఇంగ్లాండ్ 41 తేడాతో గెలిచింది. ఇప్పుడు కొత్త ట్రోఫీ పేరుతో సరికొత్త ఉత్సాహంతో ఇరు జట్లు తలపడనున్నాయి. ఈ సిరీస్ జూన్ 20 నుంచి ఆగస్టు వరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లతో కొనసాగుతుంది. ఇది వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు కీలకంగా మారనుంది. క్రికెట్ అభిమానులు ఈ సిరీస్‌ను ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అండర్సన్‌టెండూల్కర్ ట్రోఫీ క్రికెట్ చరిత్రలో నిలిచిపోయే మరో అద్భుతం కానుంది.



# న్యాయమైన విచారణకు హామీనిస్తే భారత్‌కు వస్తా: మాల్యా


సుమారు రూ. 9,000 కోట్లకు పైగా మోసం, మనీలాండరింగ్ ఆరోపణలతో భారత్‌లో వాంటెడ్‌గా ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా మరోసారి వార్తల్లోకి ఎక్కారు. పారిశ్రామికవేత్త రాజ్ షమానీ తో నాలుగు గంటల పాటు సాగిన ఒక పాడ్‌కాస్ట్ సంభాషణలో ఆయన తనపై ఉన్న కేసులు, వివాదాస్పద రీతిలో భారత్ విడిచి వెళ్లడం, చట్టపరమైన పోరాటాలు, కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ పతనం, తనను దొంగ అని పిలవడం వంటి అంశాలపై స్పందించారు. అసలు దొంగతనం ఎక్కడ జరిగింది?" :మాల్యా మార్చి (2016) తర్వాత భారత్ కు వెళ్లనందుకు నన్ను పరారీలో ఉన్న వ్యక్తి అనొచ్చు. నేను పారిపోలేదు, ముందే ఖరారైన పర్యటనలో భాగంగానే భారత్ నుంచి బయటకు వెళ్లాను. సరే, నేను సరైనవని భావించే కారణాల వల్ల తిరిగి రాలేదు, కాబట్టి మీరు నన్ను పరారీలో ఉన్న వ్యక్తి అని పిలవాలనుకుంటే పిలవండి, కానీ దొంగ అనే మాట ఎక్కడి నుంచి వస్తోంది? అసలు దొంగతనం ఎక్కడ జరిగింది?" అని మాల్యా పాడ్‌కాస్ట్ లో ప్రశ్నించారు. 2016 నుంచి యూకేలో నివసిస్తున్న మాల్యా విదేశాల్లో ఉండటం వల్ల తన న్యాయపరమైన చిక్కులు మరింత తీవ్రమయ్యాయా అనే అంశంపైనా వ్యాఖ్యానించారు. భారత్ లో నాకు న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన ఉనికి లభిస్తుందన్న హామీ ఉంటే మీరు చెప్పింది నిజమే కావచ్చు, కానీ నాకు ఆ హామీ లేదు" అని ఆయన అన్నారు. భారతీయ జైళ్లలోని పరిస్థితులు సరిగ్గా లేవు న్యాయబద్ధమైన విచారణకు హామీ ఇస్తే భారత్ కు తిరిగి వస్తారా? అని ప్రశ్నించగా "నాకు అలాంటి హామీ లభిస్తే కచ్చితంగా దాని గురించి ఆలోచిస్తాను" అని మాల్యా బదులిచ్చారు. అప్పగింత కేసులో యూకే హైకోర్ట్ ఆఫ్ అప్పీల్ ఇచ్చిన తీర్పును ఆయన ఉటంకిస్తూ భారతీయ జైళ్లలోని పరిస్థితులు యూరోపియన్ మానవ హక్కుల కన్వెన్షన్‌లోని ఆర్టికల్ 3ను ఉల్లంఘిస్తున్నాయని తేలిందని చెప్పారు. అందువల్ల వారిని వెనక్కి పంపలేరు" అని పేర్కొంటూ తనకు కూడా అలాంటి ఆందోళనలు ఉన్నాయని పరోక్షంగా



పేర్కొన్నారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ సంక్షోభం కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పతనం గురించి మాల్యా మాట్లాడుతూ 2008 నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఇందుకు ఒక ప్రధాన కారణమని తెలిపారు. మీరు లెమాన్ బ్రదర్స్ గురించి విన్నారా? ప్రపంచ ఆర్థిక సంక్షోభం గురించి విన్నారు కదా? అది భారత్ పై ప్రభావం చూపలేదా? కచ్చితంగా చూపింది" అని షమానీ తో అన్నారు. ప్రతి రంగం దెబ్బతింది. నేను శ్రీ ప్రణబ్ ముఖర్జీ వద్దకు వెళ్లి నాకు ఒక సమస్య ఉందని చెప్పాను. కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ కార్యకలాపాలు తగ్గించుకోవాలి, విమానాల సంఖ్యను తగ్గించాలి, ఉద్యోగులను తొలగించాలి, ఎందుకంటే ఈ కుంగిపోయిన ఆర్థిక పరిస్థితుల్లో కార్యకలాపాలు కొనసాగించలేను" అని చెప్పారు. అయితే, కార్యకలాపాలు తగ్గించవద్దని, బ్యాంకులు మద్దతు ఇస్తాయని ఆయన తనకు సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటక హైకోర్టును ఆశ్రయించిన మాల్యాకు న్యాయపరమైన చిక్కులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 9న భారతీయ స్టేట్ బ్యాంక్ సహా భారతీయ రుణదాతల కన్సార్టియంకు చెల్లించాల్సిన రూ. 11,101 కోట్ల రుణానికి సంబంధించి లండన్ హైకోర్టు జారీ చేసిన దివాలా ఉత్తర్వులపై చేసిన అప్పీల్‌ను ఆయన కోల్పోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మాల్యా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. వాస్తవంగా చెల్లించాల్సిన రూ. 6,200 కోట్లకు బదులుగా బ్యాంకులు ఇప్పటికే రూ. 14,000 కోట్లు రాబట్టుకున్నాయని తన న్యాయవాది ద్వారా వాదించారు. రాబట్టుకున్న మొత్తానికి సంబంధించిన వివరణాత్మక లెక్కలను అందించాలని రుణదాతలను ఆదేశించాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఆర్. దేవదాస్ నేతృత్వంలోని ధర్మాసనం సంబంధిత బ్యాంకులకు, రుణ రికవరీ అధికారులకు నోటీసులు జారీ చేసింది.

# భారత సోషల్ ఇన్ ఫ్లూయన్సర్ల పై పాక్ వల?

ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ లో పాకిస్తాన్ కు సాయం చేస్తున్న వారిపై కేంద్రం కన్నెర్ర చేస్తోంది. ఇన్నాళ్లూ చూసీ చూడనట్లు వదిలేసిన చాలా మందిని ట్రాక్ చేసి వారిని అదుపులోకి తీసుకుని వివరాలు రాబడుతోంది. ఇందులో మన దర్యాప్తు సంస్థలకు కళ్లు బైర్లు కమ్మే నిజాలు తెలుస్తున్నాయి. ఇలా ఈ మధ్య కాలంలో భారత్ లో ఉంటూ పాకిస్తాన్ కు సాయం చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్ల వరుస అరెస్టుల తర్వాత తేలిన లింక్ మేడమ్ ఎన్. పాకిస్తాన్ లో వ్యాపారవేత్తగా ఉన్న నోషబా షెహజాద్ అనే మహిళ ఆ దేశ నిఘా సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తరఫున పనిచేస్తూ భారత్ లో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను ట్రాప్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ లో ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న నోషబా ను మేడమ్ ఎన్ గా సంబోధిస్తున్నారు. ఆమె భారత్ లో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను గుర్తించి వారిని సంప్రదించి పాకిస్తాన్ కు రప్పించి వారి నుంచి భారతీయ సమాచారం తెలుసుకుంటున్నట్లు గుర్తించారు. దర్యాప్తు సంస్థలు ఎంతోకాలంగా నిశ్శబ్దంగా ఉన్న నిందితులను ఇప్పుడు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాయి. జ్యోతి మల్హోత్రా వలలో పలువురు ఇన్ ఫ్లూయెన్సర్లు ఈ మధ్య కాలంలో అరెస్టు అయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో పాటు పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లంతా ఈమె వలలో పడిన వారేనని తేలింది. లాహోర్ కేంద్రంగా జయానా ట్రావెల్స్




అండ్ టూరిజం పేరుతో ట్రావెల్స్ సంస్థ నడుపుతున్న ఈమె.. ఆ ముసుగులో భారత్ లో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను భారీ మొత్తాలు ఆఫర్ చేసి తనవైపుకు తిప్పుకుంటున్నట్లు తేలింది. దీంతో వారు డబ్బుకు ఆశపడి దేశం దాటి వెళ్లి మరీ పాకిస్తాన్ వెళ్లి మన రహస్యాలు బయటపెడుతున్నట్లు తెలిసింది. భారత్ లో ఇలా 500 మంది స్లీపర్ షెల్స్ ను ఆమె నియమించినట్లు మన దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. 3 వేల మంది పౌరుల్ని, 1500 మంది ఎన్నారైలను పాకిస్తాన్ కు రప్పించారు పాకిస్తాన్ కు చెందిన ఓ రిటైర్డ్ సివిల్ సర్వీసెస్ అధికారి భార్య అయిన ఆమె.. పాకిస్తాన్ ఆర్మీతో పాటు ఐఎస్ఐ పంపుతున్న సూచనల ఆధారంగా భారత్ లో స్లీపర్ షెల్ నెట్ వర్క్ ను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇలా తనకు కాంటాక్ట్ లోకి వచ్చిన వారిని పాక్ ఆర్మీ, ఐఎస్ఐకి పరిచయం చేస్తుందని, ఆ తర్వాత వారు సమాచారం అందిస్తారని తెలుస్తోంది. ఇలా భారత్ కు చెందిన 3 వేల మంది పౌరుల్ని, 1500 మంది ఎన్నారైలను ఆమె పాకిస్తాన్ కు రప్పించినట్లు గుర్తించారు. ఢిల్లీలోని పాకిస్తాన్ ఎంబసీని సైతం ఆమె వాడుకుంటున్నట్లు తేలింది. ఇందులో ముఖ్యంగా హిందువులు, సిక్కులే ఉన్నారు.

# పొద్దున టిఫిన్ చేయడం మానేస్తున్నారా?

ఇటీవల చాలా మంది బిజీ లైఫ్‌స్టైల్ లేదా డైట్ కారణంగా ఉదయాన్నే టిఫిన్ చేయకపోవడం చూసి వస్తోంది. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పొద్దున టిఫిన్ మానేయడం వల్ల శరీర శక్తి తక్కువవుతుంది. జీవక్రియ (మెటబాలిజం) మందగిస్తుంది. ఇది శరీరం ఎనర్జీ వాడకాన్ని ప్రభావితం చేస్తుంది. దీర్ఘకాలంలో ఇది శారీరక ఉత్సాహాన్ని తగ్గించడమే కాకుండా, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. టిఫిన్ మానేస్తే జరిగే పరిణామాలుటిఫిన్ మానేస్తే రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చుతగ్గులు రావచ్చు. ఇది ఆకలి ఎక్కువయ్యేలా చేస్తుంది. ఆకలి పెరిగినపుడు మధ్యాహ్నం లేదా సాయంత్రం ఎక్కువగా తినడం జరుగుతుంది. దీని వల్ల బరువు పెరగడం లేదా తగ్గడం మొదలవుతుంది. అంతేకాక, శరీరంలో జీర్ణ సమస్యలు, అలసట, నీరసం వంటి ప్రభావాలు కనిపించవచ్చు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు పనిపైన ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంది. ఎంత బిజీగా ఉన్నా గానీ టిఫిన్ మాత్రం మానేయద్దు ఉదయాన్నే సమయానికి టిఫిన్ చేయడం శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటుంది. కొవ్వు అడ్డుపడకుండా, శక్తిని సమతుల్యంగా వినియోగించుకునే శక్తి శరీరానికి లభిస్తుంది. కాబట్టి ఎంత బిజీగా ఉన్నా గానీ, డైట్ పేరుతో అయినా గానీ ఉదయాన్నే టిఫిన్ మానేయకూడదు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే రోజుకు సరైన టిఫిన్‌తోనే దినదినం ప్రారంభించాలి.



# పాక్ తో చర్చలు ఉండవు : శశిథరూర్

పాకిస్థాన్‌తో చర్చలపై భారత దౌత్య బృందానికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ తలపై తుపాకీ గురిపెట్టిన పాకిస్థాన్ తో చర్చలు ఉండవని గుప్పించారు. పాక్ తమ గడ్డపై ఉగ్రవాద శక్తులను నియంత్రించకపోతే భారత్ ఇప్పటిలాగే మళ్లీ దాడులు చేస్తుందని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్, పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదం గురించి వివరించేందుకు శశిథరూర్ నేతృత్వంలో భారత దౌత్య బృందం అమెరికాలో పర్యటిస్తోంది. అక్కడి నేషనల్ ప్రెస్ క్లబ్‌లో



శశిథరూర్ మాట్లాడారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిలో మార్పు లేదు మన తలపై తుపాకీ గురి పెట్టేవారితో చర్చలు ఉండవు. పాక్ గురించి ఈ స్పష్టమైన వైఖరి భారతదేశానికి ఉందని అమెరికా అర్థం చేసుకుందని నేను భావిస్తున్నాను. పాక్‌తో భారత్ చర్చలు జరపలేదని కాదు. తలపై తుపాకీ గురిపెట్టి మాట్లాడే వ్యక్తులతో మేము సంభాషించం. మీ పొరుగువారు మీ పిల్లలపై కుక్కలతో దాడి చేయించి మాట్లాడుకుందాం అంటే ఊరుకుంటారా. వారు దాడి చేసిన కుక్కలను దూరంగా ఉంచే వరకు మీరు వారితో మాట్లాడతారా?. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని అమెరికా ప్రతినిధులను తెలయజేయడానికి అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందం అమెరికాలో ఉంది."ట్రంప్ వ్యాఖ్యలపై స్పందన వాణిజ్యాన్ని ఉపయోగించి పాక్, భారత్ మధ్య యుద్ధాన్ని ఆపామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను శశిథరూర్ తోసిపుచ్చారు. అమెరికా నుంచి ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు చాలా ఫోన్ కాల్స్ వచ్చాయని గుర్తు చేశారు. అయితే, ఆ కాల్స్‌లో ఎప్పుడూ వాణిజ్యాన్ని ప్రస్తావించలేదని చెప్పారు. అమెరికా అధ్యక్ష పదవిపై భారతదేశానికి అపారమైన గౌరవం ఉంది. కానీ న్యూఢిల్లీ ఎప్పుడూ ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ విషయంలో ఎవరినీ మధ్యవర్తిత్వం చేయమని కోరలేదు. ఎవరూ యుద్ధం ఆపమని చెప్పాల్సిన అవసరం లేదు. పాక్ ఉగ్రవాద భాషను ఉపయోగించినంత కాలం, మేము బలప్రయోగ భాషను ఉపయోగిస్తాం. కాల్పుల విరమణ కోసం మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదు అని శశిథరూర్ అన్నారు. పలు దేశాల విదేశాంగ మంత్రులు భారత విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారుడికి కాల్స్ చేశారు. ఈ విషయంలో అమెరికా అత్యంత చురుగ్గా వ్యవహరించింది. విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో భారత్ తో మాట్లాడారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత ప్రధాని మోదీకి కాల్ చేశారు. అని శశిథరూర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో షైన్ టామ్ చాకో తండ్రి మృతి



ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున, షైన్ టామ్ చాకో తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో వారు తమిళనాడులోని ధర్మపురి సమీపంలో సేలం బెంగళూరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వారు ప్రయాణిస్తున్న కారు తమిళనాడులో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో షైన్ టామ్ చాకో తండ్రి సి.పి. చాకో మరణించారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం తెల్లవారుజామున షైన్ టామ్ చాకో తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఆయన తల్లిదండ్రులు, సోదరుడు మరియు డ్రైవర్‌తో కలిసి వారు ప్రయాణిస్తుండగా, తమిళనాడులోని ధర్మపురి సమీపంలో సేలంబెంగళూరు జాతీయ రహదారిపై వారి వాహనం ప్రమాదానికి గురైంది. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న ఒక లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన ప్రదేశం ఈ ప్రమాదం చాలా తీవ్రంగా జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న ఐదుగురిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, తీవ్ర గాయాలపాలైన సి.పి. చాకో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. తెలిసిన మలయాళ చిత్ర పరిశ్రమ ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. షైన్ టామ్ చాకో, ఆయన కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిపై తదుపరి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. అభిమానులు మరియు మిత్రులు వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# శృతిమించిన ఐపీఎల్ అభిమానం.. ఓ ప్రాణం పోయింది

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయం సాధించడం అభిమానుల్లో ఆనందాన్ని కలిగించినప్పటికీ, ఆ విజయమే కొంతమందిప్రాణాల్నితీసింది. ఈనేపథ్యంలో, ఐపీ ఎల్ అభిమానం ఓ యువకుడి ప్రాణం తీసింది. మరికొందరు పోలీసు కేసులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఆర్సీబీ అభిమానులు విజయవాడలో చేసిన అత్యుత్సాహంపై చర్యలు ప్రారంభించారు పోలీసులు. రూల్స్ బ్రేక్ చేస్తే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు. బందర్ రోడ్డుఆర్సీబీ గెలుపు బెంగళూరులోనే కాదు బెజవాడలోనూ భయభ్రాంతులకు గురి చేసింది. క్రికెట్‌పై అభిమానం హద్దులు దాటింది. విజయవాడ లో మే 3వ తేదీన అర్ధరాత్రి ఆర్సీబీ ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. బందర్ రోడ్డులో పోలీసులు ఏర్పాటు చేసే బారీ కేడ్స్ లాక్కెళ్లారు. బందర్ రోడ్డు మొత్తం బ్లాక్ చేసి డ్యాన్సులు వేదయంతో పాటు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపైకి కూడా ఎక్కారు. డివైడర్ల మధ్యలో ఉన్న చెట్లను పీకేసి వాటితో నానా హంగామా చేశారు. ఇదంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. బారీకేడ్లు లాక్కెళ్లిన వారికి పోలీస్ స్టైల్‌లో ట్రీట్‌మెంట్ ఇచ్చారు. అయితే ఈ రచ్చలో ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. బందర్ రోడ్డులో ముగ్గురు యువకులు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ఓవర్‌స్పీడ్‌లో బైక్‌పై వెళ్తుండగా, అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో శేఖర్ అనే యువకుడిపై ఓ కారు దూసుకెళ్లింది. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. శేఖర్ విజయవాడ రైల్వే పార్శిల్ కార్యాలయంలో పనిచేస్తున్నట్లు గుర్తించారు. మాచవరం పోలీసులు ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హద్దులు మీరి, ఎలాంటి పర్మిషన్లు లేకుండా రోడ్లపై వేడుకలు చేయడంతో పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోల ఆధారంగా.. నిందితులను గుర్తించే పనిలో పడ్డారు. తాము చేసిన తప్పు ఎవరూ చేయొద్దని.. యువకులతోనే చెప్పిస్తున్నారు.

# రష్యా ఉక్రెయిన్ పై క్షిపణి, డ్రోన్ దాడి నలుగురు మృతి

శుక్రవారం తెల్లవారుజామున కైవ్‌పై జరిగిన రష్యా క్షిపణి మరియు డ్రోన్ దాడిలో కనీసం నలుగురు మరణించగా, 20 మంది గాయపడ్డారని నగర మేయర్ విటాలి క్లిట్ష్కో తెలిపారు. ఉక్రెయిన్ అంతటా విస్తృత ఉమ్మడి దాడి సందర్భంగా వైమానిక దాడి సైరన్లు మోగాయని క్లిట్ష్కో చెప్పారు. అనేక ప్రదేశాలలో శోధన మరియు రక్షణ కార్యకలాపాలు జరుగుతున్నాయని క్లిటో చెప్పారు. రాజధాని కైవ్‌లో బహుళ పేలుళ్లు వినిపించాయి, అక్కడ పడిపోతున్న శిథిలాలు అనేక జిల్లాల్లో మంటలను రేకెత్తించాయి, వాయు రక్షణ వ్యవస్థలు ఇన్‌కమింగ్ లక్ష్యాలను అడ్డుకోవడానికి ప్రయత్నించగా, కైవ్ నగర పరిపాలన అధిపతి టైమూర్ ట్కాచెంకో అన్నారు. "మా వైమానిక రక్షణ సిబ్బంది సాధ్యమైనంత వరకు చేస్తున్నారు. కానీ మనం ఒకరినొకరు రక్షించుకోవాలి. సురక్షితంగా ఉండండి" అని ట్కాచెంకో టెలిగ్రామ్‌లో రాశారు. 16 అంతస్తుల నివాస భవనంలో మంటలుఅధికారులు అనేక జిల్లాల్లో నష్టాన్ని నివేదించారు మరియు రెస్క్యూ కార్మికులు అనేక ప్రదేశాలలో స్పందిస్తున్నారు. వారు నివాసితులను ఆశ్రయం పొందాలని కోరారు. సోలోమియాన్స్కి జిల్లాలో, 16 అంతస్తుల నివాస భవనం యొక్క 11వ అంతస్తులో మంటలు చెలరేగాయి. అత్యవసర సేవలు అపార్ట్‌మెంట్ నుండి ముగ్గురు వ్యక్తులను ఖాళీ చేయించారు మరియు రెస్క్యూ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మెటల్ గిడ్డంగిలో మరో మంటలు చెలరేగాయి. ఒక అపార్ట్‌మెంట్ భవనం సమీపంలో షాహెద్ డ్రోన్ పేలిందిఈ దాడిలో కైవ్‌లోని రెండు స్టేషన్ల మధ్య మెట్రో ట్రాక్‌లు దెబ్బతిన్నాయని, అయితే ఎటువంటి అగ్నిప్రమాదం లేదా గాయాలు సంభవించలేదని టకాచెంకో చెప్పారు. ఉత్తర చెర్నిహివ్ ప్రాంతంలో, ఒక అపార్ట్‌మెంట్ >>4

వార్త

రోజుకు ఒక్కసారైన మీతో మీరు మాట్లాడుకొండి లేకపోతే ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశాన్ని కోల్పోతారు.

- స్వామి వివేకానంద

# కెనీషాను పెళ్లాడిన జయం రవి!



జయంరవి – కెనీషా ఆలయ దర్శనంపై వివాహ వదంతులు: కోలీవుడ్‌లో మరోసారి చర్చాస్పదంకోలీవుడ్‌లో ప్రముఖనటుడు నటి కెనీషా మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల చెన్నైలోని ప్రసిద్ధ మురుగన్ ఆలయాన్ని ఈ జంట కలిసి సందర్శించగా, ఆలయంలో పూల దండలతో దిగిన వారి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు, జనం, కోలీవుడ్ వర్గాలు వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారేమోనని ఊహాగానాలు మొదలుపెట్టారు.ఆలయ పూజారులతో కలిసి మెడలో పూల దండలు ధరించిన జయం రవి, కెనీషాల చిత్రాలు ఈ వదంతులకు మరింత బలం చేకూర్చాయి.ముఖ్యంగా, ఏ సందర్భంలో ఆలయాన్ని సందర్శించారన్న స్పష్టత లేకపోవడంతో ఈ విషయమై చర్చ మరింత వేడెక్కింది.రవి మోహన్ స్టూడియోస్ ఆవిష్కరణ నేపథ్యంలో మురుగన్ ఆలయ సందర్శనజయం రవి గురువారం తన కొత్త నిర్మాణ సంస్థ "రవి మోహన్ స్టూడియోస్" లోగోను అధికారికంగా ఆవిష్కరించారుఈ కార్యక్రమానికి ముందు ఆయన, కెనీషాతో కలిసి చెన్నైలోని మురుగన్ ఆలయాన్ని సందర్శించారు.పూజల అనంతరం దిగిన ఫోటోలే ఇప్పుడు వివాహ వదంతులకు కారణమవుతున్నాయి. ముక్యంగా పూల దండలు ధరించడం తమిళ సాంప్రదాయంలో వివాహ సూచకంగా భావించబడుతుంది.ఇదే కారణంగా ఫోటోలను చూసిన అభిమానులు, మీడియా వర్గాలు పెళ్లి జరిగిందా? అనే ప్రశ్నను విస్తృతంగా చర్చించసాగారు.విడాకుల ప్రకటన తరువాత పెరుగుతున్న ఉత్కంఠ జయం రవి గతేడాది తన భార్య ఆర్తితో విడాకులు తీసుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన వ్యక్తిగత జీవితం చెన్నై ఫిల్మ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.కొంతకాలంగా కెనీషాతో జయం రవికి సన్నిహిత సంబంధం ఉందన్న వార్తలు చెన్నై సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన ఓ పెళ్లి వేడుకకు ఈ జంట కలిసి హాజరయ్యారు. ఆ సంఘటన తరువాత వీరి మధ్య ఉన్న రిలేషన్‌షిప్‌పై సందేహాలు మరింత బలపడిన విషయం తెలిసిందే.ఆర్తిజయం రవి వివాదం: సోషల్ మీడియాలో మాటల యుద్ధంజయం రవిఆర్తి విడాకుల కేసు ప్రస్తుతం కోర్టులో ప్రాసెస్‌లో ఉంది. ఈ వ్యవహారం తీవ్రంగా వైరల్ అయిన సమయంలో ఆర్తి సోషల్ మీడియాలో పలు ఎమోషనల్ పోస్టులు చేసి తనకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.ఆమె తన భర్త నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేసినట్లు సమాచారం.మరోవైపు, జయం రవి కూడా స్పందిస్తూ ఆర్తి తనను ఎమోషనల్‌గా నియంత్రించేది, ఒత్తిడికి గురిచేసేది" అంటూ ఆరోపణలు చేశాడు.వీరి మధ్య జరిగిన ఈ సోషల్ మీడియా మాటల యుద్ధం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ఆలయ సందర్శన నేపథ్యంలో ఈ వివాదం మరలా ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది.వాస్తవం బయటపడే వరకు ఉత్కంఠ కొనసాగేనా?జయం రవి – కెనీషా మధ్య నిజంగా ఏమైనా జరుగుతోందా? పెళ్లి జరిగిందా లేదా అన్నది మాత్రం అధికారికంగా ఎవరూ స్పష్టం చేయలేదు.ఈ విషయంలో ఇద్దరూ మౌనం పాటించడం కూడా అనుమానాలకు తావిస్తోంది. సినీ అభిమానులు, సోషల్ మీడియా వేదికలు, మీడియా సంస్థలు – అందరూ ఒక్కటే ప్రశ్న వేస్తున్నారు: వీరి మధ్య ఉన్నది భక్తి యాత్రా లేక జీవిత కొత్త అధ్యాయమా?" జయం రవి త్వరలో ఓ అధికారిక ప్రకటన చేయనున్నారా అన్న దానిపై అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# తన్మయ్ శర్మ రూ.1,244 కోట్ల కుంభకోణం..అరెస్ట్

భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త తన్మయ్ శర్మ లాస్ ఏంజిల్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రధాన ఆరోగ్య సంరక్షణ మోసం కేసులో అరెస్టు అయ్యారు. ఈ కేసు మొత్తం విలువ దాదాపు రూ.1,244 కోట్లు ( 149 మిలియన్లు). 61 ఏళ్ల శర్మ సావరిన్ హెల్త్ గ్రూప్ వ్యవస్థాపకుడు, మాజీ దినివీ. ఈ సంస్థ గతంలో వ్యసనం నుండి బయటపడటం, మానసిక ఆరోగ్య సేవలను అందించేది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ప్రకారం, శర్మ నకిలీ






క్లెయిమ్‌ల ద్వారా ఆరోగ్య బీమా కంపెనీలకు మొత్తం గిలీ 149 మిలియన్లను మోసం చేశారు. తన కేంద్రాలకు రోగులను నియమించుకోవడానికి అతను దాదాపు 21 మిలియన్లు (సుమారు రూ. 175 కోట్లు) అక్రమ లంచాలు కూడా ఇచ్చారని తేలింది. ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ అతనిపై ఎనిమిది నేరారోపణలు నమోదు చేసింది. వాటిలో నాలుగు వైర్ మోసం, ఒక కుట్ర అభియోగం, అక్రమ రిఫెరల్స్‌కు సంబంధించిన మూడు అభియోగాలు ఉన్నాయి.సావరిన్ హెల్త్ గ్రూప్ మోసం వ్యూహాలుకాలిఫోర్నియా సెంట్రల్ డిస్ట్రిక్ట్‌లోని గిలీ అటార్నీ కార్యాలయం ప్రకారం, సావరిన్ హెల్త్ గ్రూప్ మోసపూరిత వ్యూహాలను ఉపయోగించి, రోగులను వారికి తెలియకుండానే బీమా పథకాలలో మోసపూరితంగా నమోదు చేసింది. నీతీ। ఈ కేసును 2017లో దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భాగంగా వారు దక్షిణ కాలిఫోర్నియాలోని సావరిన్ హెల్త్ చికిత్సా కేంద్రాలు, దాని ప్రధాన కార్యాలయం, శర్మ ఇంటిని సోదా చేశారు. ఆ కంపెనీ 2018లో తన కార్యకలాపాలను మూసివేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో వ్యక్తి పాల్ జిన్ సేన్‌ను కూడా అరెస్టు చేశారు. అతను నిర్దోషి అని అంగీకరించాడు. అతని విచారణ జూలై 29న ప్రారంభం కానుంది. నేరం రుజువైతే, అతను ప్రతి వైర్ మోసం ఆరోపణకు 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, కుట్రకు ఐదు సంవత్సరాలు, అక్రమ కిక్‌బ్యాక్ కౌంట్‌కు 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది.అస్సాంలో పుట్టిన వైద్య శాస్త్ర నిపుణుడుతన్మయ్ శర్మ అస్సాంలోని గౌహతికి చెందిన వ్యక్తి. అతను 1987లో దిబ్రూఘర్ మెడికల్ కాలేజీ నుండి మెడిసిన్ చదివాడు. అలాగే ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశాడు. దీని తరువాత, అతను గిరీ, తరువాత కి వెళ్లి, అక్కడ వైద్యం, పరిశోధన రంగంలో పనిచేశారు. శర్మ మొదట్లో తన ఫార్మాస్యూటికల్ ట్రయల్స్‌కు గిరీలో గుర్తింపు పొందాడు. అతను 1987 లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తన మొదటి వైద్య లైసెన్స్ పొందాడు. తరువాత 1988 లో యునైటెడ్ కింగ్‌డమ్ జనరల్ మెడికల్ కౌన్సిల్ నుండి రెండవ లైసెన్స్ పొందాడు. స్కిజోఫ్రెనియా, మానసిక ఆరోగ్య సమస్యలపై తన పరిశోధనలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. సంవత్సరాలుగా అతను 200 కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించాడు. అలాగే ఐదు పుస్తకాలను కూడా రాశారు. రాశాడు. దక్షి ణ కాలిఫోర్నియాలోని సావరిన్ హెల్త్ కేంద్రాలు, కార్యాలయాలు మరియు తన్మయ్ శర్మ నివాసం సోదాలు చేయబడ్డాయి. కంపెనీ 2018లో కంప్లీట్‌గా మూతపడింది.పరిశోధనల్లో కీర్తిఆయన అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పరిశోధనా వైద్యుడు. ఆయన పని మానసిక అనారోగ్యాలలో మెదడు పనితీరు, జ్ఞానం, మానవ ప్రవర్తనపై దృష్టి సారించింది. శర్మ అనేక సంపాదకీయ బోర్డులలో పనిచేశారు. 14 అంతర్జాతీయ వైద్య పత్రికలకు పీర్ సమీక్షకుడిగా ఎంపికయ్యారు. యాంటిసైకోటిక్స్ అభివృద్ధిని నియంత్రించే వివిధ సలహా బోర్డులలో పనిచేశారు. తన్మయ్ శర్మ తండ్రి ఫణి శర్మ అస్సాంలో ప్రసిద్ధ నాటక కళాకారుడు. నటుడు, దర్శకుడు. ఫణి శర్మ అనురాధ, ఇప్పుడు మూసివేసిన రూపాయన్, అనుపమ సినిమా హాళ్ల యజమాని కూడా. తన్మయ్ శర్మ కేసు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు విశేషమైన వైద్య పరిశోధనా గుర్తింపు పొందిన వ్యక్తి; మరోవైపు భారీ ఆర్థిక మోసం ఆరోపణలు. ఈ కేసు, అమెరికాలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నకిలీ క్లెయిమ్‌లపై తీవ్రమైన దృష్టిని తెచ్చింది. నేరం రుజువైతే, శర్మ జీవితాన్ని పూర్తిగా మార్చేసే తీర్పు వెలువడే అవకాశముంది.

# రష్యా ఉక్రెయిన్ పై క్షిపణి, డ్రోన్ దాడి నలుగురు మృతి


>>2భవనం సమీపంలో షాహెద్ డ్రోన్ పేలి, కిటికీలు మరియు తలుపులు పగిలిపోయాయని ప్రాంతీయ సైనిక పరిపాలన అధిపతి డిమిట్రో బ్రైజిన్స్కి తెలిపారు. నగర శివార్లలో బాలిస్టిక్ క్షిపణుల పేలుళ్లు కూడా నమోదయ్యాయని ఆయన అన్నారు.ట్రంప్ చెప్పిన కొన్ని గంటల తర్వాత రాత్రి దాడిఉక్రెయిన్ మరియు రష్యాలను విడదీసి శాంతిని కొనసాగించే ముందు కొంతకాలం పోరాడటానిక్తి అనుమతించడం మంచిదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన కొన్ని గంటల తర్వాత రాత్రిపూట దాడి జరిగింది, మూడేళ్ల యుద్ధాన్ని ఆపాలని ట్రంప్ తరచుగా చేసే విజ్ఞప్తి నుండి ఇది ఒక అద్భుతమైన మలుపు.జర్మనీ కొత్త ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌ను కలిసిన సందర్భంగా ట్రంప్ మాట్లాడారు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి తీసుకురావడం ద్వారా రక్తపాతాన్ని ఆపగల ప్రపంచంలో కీలక వ్యక్తి అని ఆయన తనకు విజ్ఞప్తి చేశారు.

# లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమోట్ అయ్యారు.. నేను డిమోట్ అయ్యాను : జమ్మూకాశ్మీర్ సీఎం

జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చర్చించారు. అయితే, ఈ సమావేశం అనంతరం ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమోట్ కాగా తాను డిమోట్ అయ్యానని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు.ప్రధానితో అనుబంధంశుక్రవారం చీనాబ్ వంతెన, కత్రాశ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌లోని అన్ని రైల్వే ప్రాజెక్టుల్లో ప్రధానితో అనుబంధం కలిగి ఉండటం తన అదృష్టమని అన్నారు.రాష్ట్ర హోదాను పునరుద్ధరించా మొదటిది అనంతనాగ్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం, రెండవది బనిహాల్ రైల్వే టన్నెల్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొన్నట్లు ఒమర్ అబ్దుల్లా గుర్తుచేశారు. 2014లో కాట్రా రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇదే నలుగురు వ్యక్తులు ఇక్కడ ఉన్నారు. అప్పటి రైల్వే శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా, జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా పదోన్నతి పొందారు. అయితే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి కేంద్రపాలిత ప్రాంతం సీఎంగా నన్ను తగ్గించారు. కానీ మనకు తెలియకముందే పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తారు అని అన్నారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను మోదీ ముందు ఇలా ప్రస్తావించారు.

# ఘనంగా అక్కినేని అఖిల్ పెళ్లి వేడుకలు







టాలీవుడ్ యువ కథానాయకుడు ఒక ఇంటివాడయ్యారు. తన ప్రియురాలు జైనాబ్ రవ్జీతో శుక్రవారం (జూన్ 2, 2025) హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో అంగరంగ వైభవంగా జరిగిన వివాహ వేడుకలో ఏడడుగులు నడిచారు.గత ఏడాది నవంబర్‌లో నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట, వివాహ బంధంతో ఒక్కటవడంతో తెలుగు సినీ పరిశ్రమతో పాటు అభిమానులు కూడా ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.ఇటీవలి కాలంలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూసిన సెలబ్రిటీ పెళ్లిలలో ఇది ఒకటిగా నిలిచింది. వేడుక సందర్భంగా రాజసం, సంప్రదాయం, గ్లామర్ అన్నీ కలిసి ఒకే వేదికపై కనిపించాయి.సినీ ప్రముఖుల సందడి – అఖిల్, జైనాబ్‌కు ఆశీర్వాదాలుఈ వివాహ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన పలువురు దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ దంపతులు, దగ్గుబాటి ఫ్యామిలీ ఈ కార్యక్రమానికి విచ్చేసి, వేడుకకు మరింత శోభను చేకూర్చారు.అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున అక్కినేని, తల్లి అమల వ్యక్తిగతంగా పలువురు ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానించారు.తెలుగు రాష్ట్రాల సీఎంలను కూడా నాగార్జున దంపతులు స్వయంగా కలిసి ఆహ్వానించడం గమనార్హం.దీనివల్ల ఈ వివాహానికి సినిమా రంగంలోనే కాకుండా, సామాజికంగా కూడా ఎంతటి ప్రాధాన్యత ఉందో స్పష్టమవుతోంది.జైనాబ్ రవ్జీ: కళా విలాసం కలగలిపిన జీవితంలోకి అఖిల్‌వధువు జైనాబ్ రవ్జీ ప్రతిభావంతురాలైన ఆర్టిస్ట్, పర్ఫ్యూమర్. ఆమె సృష్టించే ఎక్స్‌ప్రెసివ్‌అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్‌వర్క్‌కు మంచి పేరుంది. అలాగే, ఒన్స్ అపాన్ ది స్కిన్" అనే పేరుతో ఆమె నడుపుతున్న ఫ్రాగ్రెన్స్ బ్లాగ్ కూడా ఎంతో ప్రాచుర్యం పొందింది.హైదరాబాద్‌లో జన్మించిన జైనాబ్, ప్రస్తుతం ముంబైలో నివసిస్తున్నారు. ఆమె ఒక ప్రముఖ వ్యాపారవేత్తల కుటుంబానికి చెందినవారు.అంతేకాకుండా ఎం.ఎఫ్. హుస్సేన్ దర్శకత్వం వహించిన మీనాక్షి: ఏ టేల్ ఆఫ్ త్రీ సిటీస్" చిత్రంలో కూడా జైనాబ్ చిన్న పాత్రలో నటించారు.అభిమానుల ఆనందం–గతనిశ్చితార్థం నేపథ్యంగా ఆసక్తికర మారు అఖిల్ గతంలో ఫ్యాషన్ డిజైనర్ శ్రియా భూపాల్‌తో నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని కారణాల వల్ల ఆ వివాహం జరుగకుండానే రద్దు అయింది.అప్పటి నుంచే అఖిల్ జీవిత భాగస్వామి ఎవరు? అనే ప్రశ్న అభిమానుల మనసుల్లో ఉండేది. ఈ నేపథ్యంలో జైనాబ్‌తో ఆయన వివాహం జరగడం మరింత ఉత్కంఠకు కారణమైంది. నిశ్చితార్థం నుంచే ఈ జంట మీడియా దృష్టిని ఆకర్షించింది.పెళ్లి వేడుక ప్రైవేట్‌గా నిర్వహించినప్పటికీ, దానికి సంబందించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.జోధ్‌పూర్‌లో గ్రాండ్ రెసెప్షన్‌కు రంగం సిద్ధంవిశ్వసనీయ సమాచారం ప్రకారం, కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులతో హైదరాబాద్‌లో వివాహం నిర్వహించిన అనంతరం, జూన్ నెలాఖరులో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మరో అద్భుతమైన రెసెప్షన్ వేడుకను నిర్వహించనున్నారు.బాలీవుడ్, టాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ, పారిశ్రామిక రంగానికి చెందిన అతిథులు ఈ గ్రాండ్ ఈవెంట్‌కు హాజరవ్వనున్నారు. ఇప్పటికే ఆ ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని తెలిసింది. ఈ వేడుకలన్నింటిని దేశవ్యాప్తంగా మీడియా విస్తృతంగా కవర్ చేస్తోంది.

# ఓటీటీలోకి వచ్చేసిన లాల్ సలామ్





**ఓటీటీలో సందడి:** రజినీకాంత్ హస్తక్షేపంతో మత కల్లోలాల మధ్య క్రికెట్ కథతమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన " చిత్రం ఎట్టకేలకు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. గత ఏడాది ఫిబ్రవరి 9న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయినప్పటికీ, ఓటీటీలో మాత్రం కొత్త ఊపుతో దూసుకెళ్లే అవకాశాన్ని అందుకుంది.ప్రస్తుతం ఈ చిత్రం విశ్రీగి ఓటీటీ వేదికపై స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ వర్షన్ కంటే ఇందులో ఎక్స్‌టెండెడ్ వెర్షన్ విడుదలైందని చిత్రబృందం ప్రకటించింది.దీని ద్వారా ప్రేక్షకులకు మరింత లోతైన అనుభూతి ఇచ్చే ప్రయత్నం జరిగింది.ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వం – తండ్రి రజినీ నటనకు పరిపూర్ణ మద్దతుఈ చిత్రానికి రజినీకాంత్ కుమార్తె ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వం వహించారు. తన తండ్రిని ప్రధాన పాత్రలో చూపిస్తూ, ఒక సామాజిక సందేశంతో కూడిన కథను అల్లడానికి ఆమె చేసిన ప్రయత్నం ప్రశంసనీయమైంది.రజినీకాంత్ "మొయిద్దీన్" అనే పాత్రలో జీవించిన తీరు అభిమానులను మరిచిపోలేని అనుభూతికి గురిచేసింది.ఆయన నటనకు తోడుగా విష్ణు విశాల్, విక్రాంత్ ముఖ్య పాత్రల్లో నటించి తమ పాత్రలకు న్యాయం చేశారు. ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ ప్రత్యేక పాత్రలో కనిపించడం గమనార్హం.కథలో సమాజం, మతం, క్రికెట్ – మూడింటి మధ్య ఉన్న సంక్లిష్ట సంబంధంకథ విషయానికి వస్తే.. 1990 బ్యాక్‌డ్రాప్‌లో ఈ స్టోరీ ఉంటుంది. కసుమూరు అనే గ్రామంలో హిందూ, ముస్లిలు ఎంతో ఐకమత్యంగా కలిసిమెలిసి ఉంటారు.ఈ ఊరిలో ఒకరైన మొయిద్దీన్ కసుమూరు నుంచి ముంబయికి వలస వెళ్లి, అక్కడ అంచలంచెలుగా ఎదిగి ఓ గొప్ప వ్యాపారవేత్తగా మారతాడు.అయితే తన ఏకైక కుమారుడు షంషుద్దీన్ (విక్రాంత్) ను ఓ గొప్ప క్రికెటర్‌గా చూడాలన్నది మొయిద్దీన్ కల.అయితే, మొయిద్దీన్ గ్రామం వదిలి వెళ్ళిన తర్వాత, కొందరు రాజకీయ నాయకులు వారి అవసరాలు కోసం ప్రజలు మధ్య మత అలజడులను సృష్టిస్తారు.ఈ క్రమంలోనే కసుమూరులో త్రీస్టార్, ఎంసీసీ రెండు క్రికెట్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ కూడా మతం రంగు పులుముకుంటుంది.ఒకరోజు ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుండగా, పెద్ద గొడవ జరుగుతుంది. ఈ ఘర్షణలోనే గురు అలియాస్ గురునాథం (విష్ణు విశాల్) షంషుద్దీన్ చేతిని నరికేస్తాడు.అయితే అసలు క్రికెట్‌లో జరిగిన ఆ గొడవకు కారణమేమిటి? షంషుద్దీన్ చేయి నరికేసేంత కోపం గురుకు ఎందుకొచ్చింది?తన కొడుకు చేయి నరికిన గురుపై మొయిద్దీన్ ఎలా స్పందించాడు? గ్రామంలో జరిగే జాతరకు, ఈ మత కల్లోలాల కథకు ఉన్న సంబంధం ఏమిటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.ఓటీటీలో రీ ఎంట్రీ – ప్రేక్షకులకు మరింత లోతైన అనుభవంథియేటర్లలో కొంతవరకు నిరాశ పరిచినప్పటికీ,విశ్రీగి లో విడుదలైన ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్ ద్వారా ప్రేక్షకులకు మరోసారి లాల్ సలామ్" కథను ఆస్వాదించే అవకాశం లభించింది.విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, నటీనటుల ప్రదర్శన అన్నీ కలిపి ఓ వాస్తవిక ప్రపంచాన్ని చూపించడంలో దర్శకురాలు ఐశ్వర్య విజయవంతమయ్యారు.రజినీకాంత్ పాత్రలో మానవీయత, సహనంతో కూడిన స్పందన, సమాజాన్ని చైతన్యపరిచే సంకేతంగా నిలిచింది. క్రికెట్, మతసామరస్యం అనే రెండు విభిన్న అంశాలను కలిపి రూపొందించిన ఈ చిత్రం ఆలోచింపజేసే ప్రయత్నం చేస్తుంది.



## చినాబ్ రైల్వే బ్రిడ్జి అందాలను చూద్దామా!



జమ్మూకశ్మీర్‌లో చినాబ్ రైల్వే బ్రిడ్జి ని జూన్ 6న ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు ప్రధాని మోదీ. ఇది ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే 5 రెట్ల ఎత్తు ఉంటుంది. ఇక ప్యారిస్‌లోని ప్రపంచ వింత అయిన ఈఫిల్ టవర్‌ను కూడా తలదన్నేలా ఈ చినాబ్ రైల్వే వంతెన ఉంటుంది. చినాబ్ నదిపై నిర్మితమైన ఈ వంతెనను భారతీయ రైల్వే చరిత్రలో ఇంజినీరింగ్ అద్భుతంగా భావిస్తున్నారు. చినాబ్ రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో..దేశానికి కశ్మీర్‌తో మరింత దృఢమైన బంధాన్ని ఏర్పరచింది ఇండియన్ రైల్వేస్. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్క్ బ్రిడ్జ్. కుతుబ్ మినార్ ఎత్తు 72 మీటర్లు, ఈఫిల్ టవర్ ఎత్తు 324 మీటర్లు ఉంటే, రివర్ బెడ్ నుంచి చినాబ్ బ్రిడ్జి ఎత్తు 359 మీటరు ఉంటుంది.



# ప్రేక్షకుల్ని థియేటర్ కి ఎలా రప్పించాలోఆలోచించండి :బన్నీ వాసు



కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో థియేటర్ల బంద్ వివాదం తీవ్రంగా చర్చనీయాంశంగా మారింది. ఎగ్జిబిటర్లు తమ సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 1 నుంచి థియేటర్లు మూసివేయనున్నట్లు ప్రకటించడంతో, పరిశ్రమలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఇండస్ట్రీ పెద్దలను ఉద్దేశించి ఆయన రాసిన లేఖపై సినీ పరిశ్రమలో గట్టిగానే చర్చ జరిగింది.పవన్ చెప్పింది కరెక్టేనంటూ ఇండస్ట్రీలోని కొందరు నిర్మాతలు ఆయనకు మద్దతు పలికారు.తినుబండారాల ధరలుఈ నేపథ్యంలోనే సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తో సమావేశమైన పవన్ సినిమా టికెట్ ధరల కంటే సినిమా థియేటర్లలో పాప్ కార్న్, కూల్ డ్రింక్స్, మంచి నీళ్ల సీసాల ధరలు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని చర్చించారు. ఈ నేపథ్యంలో థియేటర్లలో తినుబండారాల ధరలు, విక్రయాలు, నాణ్యతా ప్రమాణాలపై అధికారులు పర్యవేక్షణ జరిపి నియంత్రణ చేపట్టాలని ఆదేశించారు. స్నాక్స్, కూల్‌డ్రింక్స్ ధరలు తగ్గిస్తే థియేటర్లకి ప్రేక్షకులు ఎక్కువగా వస్తారని, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.మన వ్యాపారాన్నిఈ నేపథ్యంలోనే ఇండస్ట్రీ సమస్యలపై ప్రముఖ నిర్మాత బన్నీ వాసు తన అభిప్రాయాన్ని తెలుపుతూ శుక్రవారం ట్వీట్ చేశారు. ఎగ్జిబిటర్స్, ప్రొడ్యూసర్స్ గ్రహించవలసింది కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజ్ సిస్టం కాదు. ప్రేక్షకులను తిరిగి థియేటర్ల కు రప్పించడం ఎలా అని ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావుల నాది పావలా అని కొట్టుకోవడం కాదు మునపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలి తప్ప అలాగే సినిమా విడుదలైన 28 రోజుల్లోపే వీగిగికి ఇవ్వాలి అనే ట్రెండ్ కొనసాగితే, రాబోయే నాలుగైదు ఏళ్లలో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూసుకుపోతాయి.థియేటర్ ఓనర్స్ఈ విషయం పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకో, మూడు సంవత్సరాలో ఒక సినిమా చేస్తూ పోతే థియేటర్ల నుంచి ప్రేక్షకులు కూడా దూరమైపోతారు. ఈ రెండు మూడేళ్లలో చాలామంది థియేటర్ ఓనర్స్ వాటిని మెయింటైన్ చేయలేక మూసేస్తారు. సింగిల్ స్క్రీన్స్ మూత పడినట్లైతే ఓన్లీ మల్టీప్లెక్స్ థియేటర్స్అయితే పెద్ద హీరోలందరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే మీ సినిమా థియేటర్స్ ద్వారా వచ్చే ఆదాయం కేవలం 43 మాత్రమే నిర్మాతలకు వెళుతుంద్ధి అంటూ చెప్పుకొచ్చారు బన్నీ వాసు.థియేటర్లకే వెళ్లడంబన్నీ వాసు వ్యాఖ్యలకు కొందరు మద్దతిస్తుంటే మరికొందరు మాత్రం ఆయన్ని ట్రోల్ చేస్తున్నారు. పెద్ద హీరోలు రెండేళ్లలో మూడేళ్లకో సినిమాలు తీస్తుంటే ఎలా అని అడుగుతున్న మీరు మీ ఫ్రెండ్ అల్లు అర్జున్ ని ఎందుకు నిలదీయడం లేదని కొందరు నెటిజన్లు ప్రశ్నించారు. తాము గతంలో వారానికో సినిమా చూసేవాళ్లమని ఇప్పుడు టిక్కెట్ రేట్లతో పాటు స్నాక్స్, కూల్‌డ్రింక్స్ ధరలు పెంచేయడంతో థియేటర్లకే వెళ్లడం మానేశామని కొందరు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి బన్నీ వాసు ట్వీట్ తెలుగు సినిమా ఇండస్ట్రీ సమస్యలపై మరోసారి చర్చకు దారితీసింది.